**10th Class Practice Paper** **Subject: Social**

**గరిష్ట మార్కులు: 40 మార్కులు** **వ్యవధి: 2 గంటల 45 నిమిషాలు**

**విద్యార్థులకు సూచనలు: అన్నీ ప్రశ్నలను కుణ్ణంగా చదివి, సమాధానాలు వ్రాయుము.**

**ఈ ప్రశ్న పత్రములో మొత్తము 4 భాగాలు ఉంటాయి. అవి**

- **I. 4 మార్కుల ప్రశ్నలు 4 ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను.**
- **II. 2 మార్కుల ప్రశ్నలు 6 ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను.**
- **III. 1 మార్కు ప్రశ్నలు 7 ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను.**
- **IV. ½ మార్కు ప్రశ్నలు 10 బహుళైచ్చిక ప్రశ్నలు ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను.**

**I. అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు 4 x 4 =16**

1. భారత దేశ అభివృద్ధిలో హిమాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వ్యాఖ్యానించండి?
2. ఆహార ఉత్పత్తి పెరగటానికి, ఆహార భద్రతకు మధ్య గల సంబంధాన్ని వివరించండి?
3. తీవ్ర మాంద్యంతో జర్మని ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి? నాజీ పాలకులు, హిట్లర్ వాటిని ఎలా ఉపయోగించుకున్నారు?
4. పెద్ద మనుషుల ఒప్పందంలోని ప్రధాన అంశాలను వివరించండి ?ఈ ఒప్పందం ఇరు ప్రాంతాల మధ్య అపనమ్మకానికి ఎలా దారి తీసింది ?

**II. అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 6 x 2 = 12**

5. కార్మికుల చట్టాల సడలింపు కంపెనీలకు ఏ విధంగా సహాయపడుతుంది ?
6. భాషవిధానం జాతి ఐక్యతకు ఎలా దోహదపడుతుందో తెలపండి ?
7. ఒక దేశ అభివృద్ధిలో పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేయుము?
8. అమెరికాలోని నల్ల జాతీయులు, మైరా పైబీ ఉద్యమాల మధ్య పోలికలు తేడాలు ఏమిటి?
9. తెలంగాణ ఏర్పాటు కొరకు చేపట్టిన వివిధ జన సమీకరణ మార్గాలను నీవు ఎలా మూల్యాంకనం చేస్తావు?
10. దశాబ్దాల కాలంలో చైనాలో మహిళల పాత్రలో వచ్చిన మార్పులను వివరించండి?

**III. అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. 7 x 1 = 7**

11. మొదటి ,రెండో ప్రపంచ యుద్ధాల తర్వాత ఏర్పడిన అంతర్జాతీయ సంస్థలేవి?
12. భారతదేశాన్ని దాదాపుగా రెండు భాగాలుగా విభజిస్తున్న అక్షాంశం ఏది?
13. భారత రాజ్యాంగం యొక్క రెండు విశిష్ట లక్షణాలు రాయండి?
14. శిశు మరణాల రేటు అని దేన్నీ అంటారు?
15. వాటర్ షెడ్ అని దేన్నీ అంటారు?
16. భారత దేశంలో వీచే రుతుపవనాలు ఎన్ని రకాలు?అవి ఏవి?
17. శరీర బరువు సూచికను దేనికి ఉపయోగిస్తారు?

Pravinya Nurturing Talent ప్రతిభా వికాస్

IV. **అన్నింటికీ సమాధానాలు వ్రాయవలెను. ప్రతి బహుళైచ్చిక ప్రశ్నకు 1/2 మార్కు.** **10 x 1/2 = 5**

18. అభివృద్ధికి ముఖ్యమైన ప్రామాణికం ?

a. అక్షరాస్యత b. జాతీయాదాయం c. సగటు తలసరి ఆదాయం d. జాతీయోత్పత్తి

19. భారత దేశ కార్మికులలో అధిక శాతం ఏ రంగంలో పని చేస్తున్నారు ?

a. అవ్యవస్థీకృత b. వ్యవస్థీకృత c. చిన్నతరహ పరిశ్రమలు d. గ్రామీణ కుటీర పరిశ్రమలు

20. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటారు?

a. జనవరి 4 b. జూన్ 2 c. జూన్14 d. మే 9

21. ముస్లిం లీగ్ ఏ సంవత్సరంలో స్థాపించారు?

a. 1905 b. 1906 c.1907 d. 1909

22. వర్షాకాలంలో చేపట్టే సాగును ఏమని పిలుస్తారు ?

a. ఖరీఫ్ b. రబీ c. జయాద్ d. మాన్సూన్

23. ఫోర్డ్ మోటర్స్ అనేది ఏ దేశ కంపెనీ?

a. జర్మనీ b. ఇంగ్లండ్ c. అమెరికా d. ఫ్రాన్స్

24. దేశంలో రెండో అతిపెద్ద నగరం?

a. ముంబై b. ఢిల్లీ c. కలకత్తా d. చెన్నై

25. చంద్రమండలం మీదికి వెళ్ళిన మొదటి మానవుడు ?

a. స్పుత్నిక్ b. వాలెంటీనా తెరిష్కోవా c. యూరి గగారిన్ d. నీల్ ఆర్మ్ స్ట్రాంగ్

26. సింధూ నది మన దేశంలో ఏ రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది?

a.జమ్మూ -కాశ్మీర్ b. హర్యానా c. హిమాచల్ ప్రదేశ్ d. గుజరాత్

27.హిందీ భాషా వ్యతిరేక ఉద్యమం ఏ రాష్ట్రంలో జరిగింది?

a.ఆంధ్రప్రదేశ్ b. కేరళ c. కర్ణాటక d. తమిళనాడు

Pratibha Nurturing Talent
ప్రతిభా వికాస్